ಒಟ್ಟು ಮುದ್ರಿತ ಪುಟಗಳ ಸಂಖ್ಯೆ : 8 ]
Total No. of Printed Pages : 8 ]

ಒಟ್ಟು ಪ್ರಶ್ನೆಗಳ ಸಂಖ್ಯೆ : 45 ]
Total No. of Questions : 45 ]

**ಸಂಕೇತ ಸಂಖ್ಯೆ : 04-L**

**Code No. : 04-L**

# B

**CCE RF**
**CCE RR**
**Revised & Unrevised**

Question Paper Serial No. **91**

ಇಲ್ಲಿಂದ ಕತ್ತರಿಸಿ

## ವಿಷಯ : ಪ್ರಥಮ ಭಾಷೆ — ತೆಲುಗು

## Subject : First Language — TELUGU

**(ಶಾಲಾ ಅಭ್ಯರ್ಥಿ & ಪುನರಾವರ್ತಿತ ಶಾಲಾ ಅಭ್ಯರ್ಥಿ / Regular Fresh & Regular Repeater)**

ದಿನಾಂಕ : 27. 03. 2020 ] [ Date : 27. 03. 2020

ಸಮಯ : ಬೆಳಗ್ಗೆ 9-30 ರಿಂದ ಮಧ್ಯಾಹ್ನ 12-45 ರವರೆಗೆ ] [ Time : 9-30 A.M. to 12-45 P.M.

ಗರಿಷ್ಠ ಅಂಕಗಳು : 100 ] [ Max. Marks : 100

**TEAR HERE TO OPEN THE QUESTION PAPER**

ಪ್ರಶ್ನೆ ಪತ್ರಿಕೆಯನ್ನು ತೆರೆಯಲು ಇಲ್ಲಿ ಕತ್ತರಿಸಿ

### *విద్యార్థులకు సాధారణ సూచనలు :*

1. ఈ ప్రశ్నపత్రిక 45 లక్ష్యాత్మక మరియు విషయాత్మక ప్రశ్నలు కల్గియున్నది.
2. ఈ ప్రశ్నపత్రికను రివర్స్ జాకెట్‌తో సీల్ చేయడమైనది. పరీక్ష ప్రారంభ సమయం కాగానే ప్రశ్నపత్రిక కుడివైపున చింపి తెరువవలెను. ప్రశ్నపత్రికలోని పుటలన్నియూ సరిగ్గావున్నాయా అని పరీక్షించండి.
3. లక్ష్యాత్మక మరియు విషయాత్మక విధానపు ప్రశ్నలకు ఎదురుగా ఇవ్వబడిన సూచనలను అనుసరించండి.
4. కుడివైపు మార్జిన్‌లో ఇవ్వబడిన అంకెలు ప్రశ్నలకు కేటాయించబడిన గరిష్ఠ అంకములు / మార్కులను సూచించును.
5. ప్రశ్నపత్రికకు జవాబు రాయుటకు కేటాయించిన గరిష్ఠ సమయాన్ని ప్రశ్నపత్రిక పైభాగంలో సూచించడమైనది. అందులో ప్రశ్నపత్రిక చదవటానికి కేటాయించిన 15 నిమిషాల సమయం కూడా కల్గియున్నది.

**Tear here**

I. కింది ప్రశ్నలకు దిగువన నాలుగు జవాబులు ఇవ్వబడినవి. వాటిలో సరియైన జవాబును క్రమాక్షరముతో పాటు రాయండి : $6 \times 1 = 6$

1. పాఠకోత్తములు — ఇది ఈ సంధియగును

   (ఏ) సవర్ణదీర్ఘ సంధి (బి) గుణ సంధి

   (సి) యణాదేశ సంధి (డి) వృద్ధి సంధి

2. దివ్యవస్తువు — ఇది ఈ సమాసమగును

   (ఏ) ద్వంద్వ సమాసం (బి) ద్విగు సమాసం

   (సి) తత్పురుష సమాసం (డి) కర్మధారయ సమాసం

3. సౌమిత్రి — వ్యుత్పత్త్యర్థాన్ని రాయండి

   (ఏ) సీతయొక్క తనయుడు (బి) రాధయొక్క తనయుడు

   (సి) సుమిత్రయొక్క తనయుడు (డి) కైకేయి తనయుడు

4. రాముడు, భీముడు, లక్ష్మణుడు, భరతుడు — ఇందలి గుంపుకు చెందని పదాన్ని గుర్తించండి

   (ఏ) రాముడు (బి) భీముడు

   (సి) లక్ష్మణుడు (డి) భరతుడు

5. 'శార్దూలం' వృత్తములో ఈ గణములు వచ్చును

   (ఏ) న, జ, భ, జ, జ, జ, ర

   (బి) భ, ర, న, భ, భ, ర, వ

   (సి) స, భ, ర, న, మ, య, వ

   (డి) మ, స, జ, స, త, త, గ

6. కిన్, కున్, యొక్క, లోన్, లోపల — ఇవి ఈ విభక్తికి చెందిన ప్రత్యయాలు

   (ఏ) సప్తమీ (బి) షష్ఠీ

   (సి) పంచమీ (డి) చతుర్థీ

II. కింది వాటికి పద సంబంధాలను రాయండి : 4 × 1 = 4

7. శ, ష, స, హ లు : ఊష్మములు :: క, చ, ట, త, ప లు : ......................... .

8. కృతజ్ఞత × కృతఘ్నత :: స్వార్థం × ......................... .

9. సంధ్య : సందె :: సంతోషం : ......................... .

10. ఝరులు : సెలయేర్లు :: ఉత్పలములు : ......................... .

III. కింది ప్రశ్నలకు ఒక వాక్యములో జవాబులు రాయండి : 7 × 1 = 7

11. కల్పనా చావ్లా ఏ సంస్థలో అంతరిక్ష యాత్రకు శిక్షణ పొందింది ?

12. హాట్ మేల్ అధినేత ఎవరు ?

13. రేపు మీద చూపున్నది ఎవరికి ?

14. ఈ ప్రపంచంలోని నిస్స్వార్థ జీవులెవరు ?

15. ఆంధ్ర కవితా పితామహుడెవరు ?

16. రామాయణంలో 'ఆనెగొంది'ని ఏమని పిలిచేవారు ?

17. శకుంతల భర్త ఎవరు ?

IV. కింది ప్రశ్నలకు మూడు లేదా నాలుగు వాక్యాలలో జవాబులు రాయండి : 10 × 2 = 20

18. స్వయం ఉపాధి కల్పనలోని దశలెన్ని ? అవి ఏవి ?

19. దేని వలన కళాధర్మం నశిస్తుంది ?

20. 'సామెత' అనే మాట ఇతర భాషల్లో ఏయే పేర్లతో పిలువ బడుతున్నది ?

21. ఆ వయసులో వారికి కావలసినవి 'ఆధునిక సౌకర్యాలు కాదు' - మరేవి ?

22. పెద తండ్రి ఇంటిలో పాండవులు ఎలా మెలిగారు ?

23. కత్తిని వీరమ నాయునికి ఇస్తూ రాయలు ఏమన్నాడు ?

24. హంపి ఎలా కనబడుతోంది ?

25. చులకనైన వస్తువు లేవి ?

26. ఇరులు ధరపై ఎలా కాలు మోపాయి ?

27. కర్ణుడు ఎలాంటి అనుభూతిని పొందాడు ?

V. **కింది కవుల కాలము, బిరుదము మరియు రచనలను తెల్పండి :** 2 × 3 = 6

28. శ్రీ పి.వి. చలపతిరావు

29. ఎఱ్ఱా ప్రెగ్గడ

VI. **కింది పద్య పాదమునకు గణవిభజన చేసి, యతిని గుర్తించి, ఏ పద్య పాదమో తెలుపుము :** 1 × 3 = 3

30. కమ్మని స్వప్నమందు వలె కాంచితి నిన్ మలిప్రొద్దు చీకటుల్.

VII. **కింది వాక్యమునందలి అలంకారమును వివరించండి :** 1 × 3 = 3

31. జానకి కోకిలలా అందంగా పాడుతోంది.

VIII. **కింది సామెతలలో ఒకదానిని వివరించండి :** 1 × 3 = 3

32. సాధనమున పనులు సమకూరు ధరలోన.

*లేదా*

కడవంత గుమ్మడి కాయ కత్తి పీటకు లోకువ.

IX. **కింది వానికి సందర్భములను వివరించండి :** 6 × 3 = 18

33. జీవిత కాలమంతా తపస్సు చేసిన తపస్విని.

34. తెలుగు సీమలోని రైతు జీవితం విశిష్టమైనది.

35. కంబారగారి విశిష్ట సాహితీ ప్రతిభను రూపొందించింది.

36. ప్రకటించి చెప్పెద బాటించి వినుడు.

37. మమత్వంబు విడువుమన్న మనమునన్.

38. ఎటుల వన్నియ దెచ్చెదో నాకు పుత్రికా.

X. కింది పద్యాన్ని సారాంశాన్ని రాయండి : 1 × 4 = 4

39. ఎద్దుల దోలెడు నెడ నీశ్వరుండు
విత్తనమ్ములు చల్లువేళ పద్మజుడు
పంటప్రోవును చేయుపట్ల శ్రీశుండు
మూర్తిత్రయా రూపమును గొంటివీవు!

XI. కింది పద్యమును పాదభంగం లేకుండా రాయండి : 1 × 4 = 4

40. భూషలుగావు ....................................................

..............................................................

..............................................................

........................................ నశియించునన్నియున్.

లేదా

తనకున్‌గాని ....................................................

..............................................................

..............................................................

........................................... యీశాన సోమేశ్వరా!

XII. కింది ప్రశ్నలలో ఏవేని రెండు ప్రశ్నలకు ఎనిమిది లేదా పది వాక్యములలో జవాబులు రాయండి :

$2 \times 4 = 8$

41. కౌరవ పాండవుల మధ్య కలహానికి దారి తీసిన పరిస్థితులను వివరించండి.

*లేదా*

భీమున్ని సంహరించటానికి దుర్యోధనుడు చేసిన ప్రయత్నాలను వివరించండి.

42. ఇంద్ర సభలోనికి ప్రవేశించిన వజ్రనాభుని దౌష్ట్యాలను వివరించండి.

*లేదా*

ఆపద నుంచి గట్టెక్కిన ఇంద్రుడు మనశ్శాంతిని పొందిన విధమెలాంటిది.

XIII. కింది గద్యాన్ని చదివి దిగువన యిచ్చిన ప్రశ్నలకు సరియైన జవాబులు రాయండి :

$1 \times 4 = 4$ ( $2 \times 2 = 4$ )

భారవి భట్టు యొక్క తండ్రి భవానిభట్టు. ఈతడు గొప్ప పండితుడు. ఆట్లగుటచే తన కుమారుని విద్యాప్రవిష్టుని చేసి ఇరువది సంవత్సరములు దాటకమున్నె గొప్ప పండితుని చేసెను. బాల్య వయస్సు, వయస్సుకు మించిన పాండిత్యము, తగిన కవిత్వం దానికి తగిన వినయ సంపత్తి భారవికి పెట్టని అలంకారములయి విశేష కీర్తిని చేకూర్చెను. 'పుత్రాధిచ్ఛేత్ పరాజయం' అను ఆర్యోక్తి భవాని భట్టు నందు సార్థక మయ్యెను. అందు చేత భవానిభట్టు సర్వవిధముల తన్ను, ధన్యునిగా భావించెను.

43. *ప్రశ్నలు :*

అ) భారవి భట్టుకు పెట్టని అలంకారములు ఏవి ?

బ) భారవి భట్టు నందు ఏ ఆర్యోక్తి సార్థక మయ్యెను.

XIV. కింది వానిలో *ఒకదానికి లేఖ* రాయండి : $1 \times 5 = 5$

44. మీ పాఠశాలకు కనీస సదుపాయాలను కల్పించుట కొరకు అధికారుల దృష్టికి తీసుకెళ్ళమని కోరుతూ పత్రికా సంపాదకునికి లేఖ.

*లేదా*

మీ పాఠశాలలో జరుపుకొన్న బాలల దినోత్సవాన్ని వివరిస్తూ మిత్రునికి లేఖ.

XV. కింది వానిలో ఒక దానికి 15 వాక్యాలకు మించకుండా వ్యాసమును రాయండి : $1 \times 5 = 5$

45. బాలకార్మిక వ్యవస్థ - నిర్మూలన

*లేదా*

వార్తాపత్రికలు